


# శాపగ్రస్తులు

దురికి మోహన రావు

• నేను పారేసుకున్న నా బాల్య దశ ఎక్కడుందని వెతకను' అనిన కవి మాట రాముకు జ్ఞాపక మొచ్చింది. సరిగ్గా పదకొండు సంవత్సరాల తరువాత ఆ వీధిలోకి అడుగుపెట్టాడు.

చిన్న తనంలో అల్లరి చిల్లరగా తిరిగిన ఆ వీధిలోని ప్రతి అంగుళంతో అతని ఘనను ఆడుకుంది. ప్రతి ఇల్లు తెలును. వీధి పెద్దగా మారలేదు. రెండు మూడు పెంకుటిళ్లు స్లాబ్ ఇళ్లుగా మారాయి. ఏవో - ఏ వేవో జ్ఞాపకాలు ఒక్కసారిగా గుండెను నిమిరాయి. గోపురం మీద కూర్చున్న పావురాలు ఒక్కసారిగా ఎగిసి పడినట్లు జ్ఞాపకాలు ఎగిరాయి. అతని కళ్లలో నీళ్లు తిరిగాయి. మళ్లీ ఆ దశ వస్తుందా? ఎంత వెర్రి ప్రశ్న! తన ఇరవయ్యోవ ఏట ఈ వీధిని వదిలాడు, ఇల్లు అలాగే. తమ్ముళ్లు ఇద్దరు, ఓ చిట్టి చెల్లెలు ఆ ఇంట్లోనే ఉండిపోయారు. తాతల నాటి ఆస్తిని కాపాడుతున్నారు. అదృష్టవంతులు అనుకుంటూ ముందుకెళ్లాడు.

అప్పుడు గమనించాడు. ఆ వీధిలోని ఆడవాళ్లు తనను వింతగా చూస్తున్నారు. కొందరు గుసగుసలు పెడుతున్నారు. మరికొందరు లోలోన నవ్వుకుంటున్నారు. కొందరు చూసి ఆశ్చర్యపోతున్నారు. నలుగురు రోమియోలు ఓ విద్యుత్ స్తంభం దగ్గర నిలుచుని రామును చూసి గేలి చేస్తూ "హాయ్.. ఎక్కడి నుంచి?" అన్నా డొకడు. "ఎన్నో నెల!" రెండో వాడు. "వస్తావా.. ఎం జాయ్ చేద్దాం.." మూడో వాడు. నాలుగో వాడు కన్నుగొట్టి వగలబడి నవ్వి "చూడు పిన్నమ్మ పాడు పిల్లాడు.. పైన .. పైన .." పాడి వగలబడి నవ్వేశాడు.

రాము అదేం పట్టించుకోలేదు. చిరుకోపంతో ముందుకు నడిచాడు. పాత ఇల్లు మారలేదు. అట్లాగే ఉంది. బైట ప్లాస్టింగ్ చేయించారు. అదే కళ ఆ ఇంటికి ఉంది. చిన్న తమ్ముడి పెళ్లి కాబట్టి ఇంటికి రంగులు వేయించారు. ఇంటిముందు పందిరి, ఇంటికి పచ్చతోరణాలతో కళ.. కళ లాడుతోంది.


రాము ఇంట్లోకి వెళ్లాడు. అంతే! ఇంట్లో ఉన్న బంధువులు, కుటుంబ సభ్యులు, పెద్ద తమ్ముడు, అతని భార్య, తదితరులు ఆశ్చర్యంగా అతన్నే చూస్తూ తాము చేసే పనుల గురించే మరిచిపోయారు. గుసగుసలు ప్రారంభమైనాయి. రాము ఎవర్నీ చూడలేదు. అతని దృష్టి సరాసరి హాలులో ఉన్న తల్లి ఫోటో మీద పడింది - అనసూయమ్మ.

పదకొండు సంవత్సరాల తరువాత తల్లి ఫోటోను చూసే భాగ్యం కలిగే సరికి రాము కళ్లలో నీళ్లు ధారలు కట్టాయి.. అమ్మ... ఎంత కమ్మటి పేరు..

అనసూయమ్మ మొదటి కాన్పులో రాము పుట్టాడు. అప్పట్లో ఆ కుటుంబానికి అతనంటే పంచ ప్రాణాలు. ఆమె 'కూతుర్ని కనాలి' అనుకుంది. అయినా నిరాశ చెందక రాముకు చిన్నతనంలో గౌన్లు, ఫ్రాకులు వేసి ఆనందించేది. ఏడో ఏటికి ఎదిగాడు. కాని ఫ్రాకులు, గౌనులు కావాలని రాము మారాం చేసేవాడు. నిక్కర్లు,

బొద్దింక !

# బొద్దింక కోదండం !



పాత సామానుల గదులలో, వంట గది మూలల్లో, తలుపు సందుల్లో, ఆఫీసులలో ఫైళ్ల కట్టల వెనుక - ఎక్కడ చూసినా బొద్దింకలు! బొద్దింకలు! ఆ బొద్దింకను అసహ్యించుకోని వారు ఎవరూ లేరేమో!

అంత చిన్న అతి సామాన్యమైన అల్పప్రాణి వెనుక మనం ఊహించుకోలేనంత చరిత్ర ఉంది.

దాదాపు 200 మిలియన్ సంవత్సరాల క్రితం అవతరించిన డైనోసార్స్ అనే రాక్షస బల్లులు ఈ బొద్దింకల కళ్లముందే అవతరించి ,ఆ తర్వాత వంద మిలియన్ సంవత్సరాల అనంతరం. అంతరించిపోయాయి కూడా.

ఎటువంటి వాతావరణమైనా తట్టుకుని జీవించగలిగే శక్తి ఈ బొద్దింకలకు ఉండటమే ఈ జాతి అంతరించిపోకుండా ఉండటానికి మూలకారణం. ఇవి ఎండలు మండిపోయే ఇసుక ఎడారులలోనూ జీవించగలవు, మంచు గడ్డకట్టే ధ్రువ ప్రాంతాలలోనూ జీవించగలవు.

ఈ బొద్దింకలలో దాదాపు 3,500 రకాలు, జాతులు ఉన్నాయి. కొన్ని జాతులు ఉడుతలు నివసించే కలుగులలో నివసిస్తున్నా చాలా రకాలు మాత్రం అడవులలోనే ఉంటాయి. ఇవి ఆరు సెంటీమీటర్లు మొదలుకొని బియ్యపు గింజకంటే కూడా చిన్నదైన శరీర పరిణామం కూడా కలిగి ఉంటాయి. నలుపు, బ్రౌన్ రంగులే కాకుండా ఇంద్రధనుస్సులోని రంగుల్లా రకరకాల రంగుల్లో ఇది ఉంటుందంటే ఆశ్చర్యం కదూ!

అసలీ బొద్దింకలు ఎలాంటి ఆహారాన్నయినా అరిగించుకోగలవట. పువ్వులు, ఆకులు మొదలుకొని జోళ్ల వరకూ అన్నీ వీటి ఆహారానికి అర్హమైనవే. ఆ ఆహారం వివరాలు చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. బట్టల మీద పడిన ఆహారపు మరకలు మొదలుకొని సబ్బు, పెయింట్లు, వాటి శరీరం మీద నుండి ఊడిపోయిన పొరలు, అవసరమైతే వాటి గుడ్లు కూడా వాటికి ఆహారమే! చెద పురుగుల మాదిరిగానే కొన్ని రకాల బొద్దింకలు కర్రను కూడా తినేస్తాయి. అంతేకాదు, బొద్దింకలు తిండి, నీరు లేకుండా ఒక నెల రోజులు అతి తేలిగ్గా బ్రతికేస్తాయట! ఉత్త నీటితో రెండు నెలలు జీవించగలిగితే, నీరు లేకుండా ఉత్త ఆహారం మాత్రమే తిని, అయిదు నెలలు జీవించ గలుగుతాయంటే ఆశ్చర్యమే కదూ!

**ఆడ** బొద్దింక 303 రోజుల్లో 180 గుడ్లు పెట్టేస్తుందట. మనం వాటి గుడ్లు అనుకుంటామే - చిన్న చిన్న పర్సు పేవులో ఉండేవి చూసి - అవి అసలు గుడ్లు కావు. అందులో 12 మొదలుకొని 40 గుడ్లవరకూ ఉంటాయి. ఇటువంటి కవర్లను తల్లి బొద్దింక వీలున్నంత వరకూ ఆహార పదార్థాలకు దగ్గరగా ఉండేలా పెడుతుంది. అందులో నుండి బయటకు వచ్చిన పిల్లలు ఒకవేళ వారం రోజులపాటు ఆహారం లేకపోయినా బతకగలుగుతాయి.

ఈ రోజుల్లో బజార్లలో బొద్దింకలను చంపడానికి రకరకాల మందులు అమ్ముతున్నారు. అవి మొదట్లో కొంత కాలం పనిచేసినా, బొద్దింకలు వాటికి అలవాటు పడిపోయాక ఆ మందులు వాటి నేమీ చేయలేవు.

మరో విషయ మేమిటంటే, మనం ఇంత అసహ్యించుకునే బొద్దింకలు మనకు కాస్త మేలు చేస్తాయట. కేన్సర్, గుండె జబ్బుకు సంబంధించిన పరిశోధనల్లో బొద్దింకలు ఎంతో ఉపయోగపడుతున్నాయట. కుళ్లిపోయిన పదార్థాలతో అడవులు నిండి పాడైపోకుండా ఈ బొద్దింకలు వాటి నన్నిటినీ తిని మనకు పరోక్షంగా మేలే చేస్తున్నాయి.

ఇదండీ మన కంటికి అతి మామూలుగా కనిపించే బొద్దింక వెనుక ఉన్న సుదీర్ఘమైన విచిత్ర చరిత్ర!

పి. నాగమణి [భువనేశ్వర్]

చొక్కాలు తొడుక్కోవాలని ఆమె మురిసిపోతూ తిట్టేది. పద్నాలుగో ఏడు వరకు గౌన్లే వేసుకున్నాడు. అనసూయమ్మ రాము ప్రవర్తనకు దిగులుపడేది. ఆమె ఎందు కలా దిగులుగా ఉందో అప్పట్లో రాముకు అర్థంకాలేదు. పదో తరగతి వరకు అబ్బాయిలతో తిరగకుండా అమ్మాయిలతో స్నేహం చేశాడు.

అసలు నరకం జూనియర్ కాలేజి నుంచి ప్రారంభమైంది. సాటి విద్యార్థులు రాముని వింతగా చూసే వారు. పగలబడి నవ్వుకునే వారు. ఏదో ఒక విషయమై నవ్వించే వారు. ఆడవాళ్లు కూడా అలాగే ప్రవర్తించేవారు.

ఆ ప్రదర్శన, అలా చేతులు తిప్పడం, ఆడవాళ్ల చెప్పులు వేసుకోవడం లాంటివి మానాలని అనసూయమ్మ కుమిలిపోయేది. అప్పటికే ఇద్దరు తమ్ముళ్లు, ఓ చెల్లెలు స్కూలు కెళుతున్నారు. తమ్ముడిలా ప్రవర్తించ మనేది. కాని అది రాముకు ఇష్టం ఉండేది కాదు. ఆమె దిగులు ఎంతసేపు రాము గురించే.

డిగ్రీలో చేరాడు. కుర్రాళ్లు ఆటపట్టిస్తున్నారని రోజూ తల్లితో చెప్పి ఏడ్చేవాడు. అత నేమిటో తెలిసొచ్చింది. సమాజం ఎందుకు అలా గేలి చేస్తుందో గ్రహించాడు. చివరికి ఇద్దరు తమ్ముళ్లకు, చెల్లికి కూడా తెలిసిపోయింది. అందుకే దూరంగా ఉంచసాగారు. రాముతో కలిసి వీధిలో నడిచేవారు కాదు. రామును తమ తోబుట్టువని స్నేహితులతో చెప్పుకున్న సందర్భాలు చాలా అరుదు. అనసూయమ్మ అదంతా గమనించి అందర్నీ చివాట్లు పెట్టేది. రామును ఓ తోబుట్టువులా చూసి ప్రేమానురాగాలు పంచాలని ఏడ్చేది. రాము ఏమాత్రం శోకం పెట్టినా ఆ తల్లి మనసు విలవిలాడేది.

సరిగ్గా పదకొండు సంవత్సరాల క్రితం ఆమె చనిపోయింది. చిన్న చెల్లి పుట్టగానే తండ్రి చనిపోయినా ఆ లోటు ఎవరికీ కనిపించలేదు. కాని తల్లి మరణంతో రాము ఒంటరివాడైపోయాడు. అతన్ని సంపూర్ణంగా అర్థం చేసుకున్నది ఆమె ఒక్కతే! ఆమె లేనిదే ఆ ఇంట్లో ఎంతటి నరకమో తెలుసు. అందుకే స్మశానం నుంచి అటుగా వెళ్లిపోయాడు. ఒంటరి జీవితానికి అది నాందిగా మారింది. తెగిన గాలి పటం వినీలాకాశంలో పడింది.




ఎవరూ పని చూపించలేదు. గేలి చేయసాగారు.. అప్పుడు అలాంటి మరో వ్యక్తి కలిశారు. సంఘంలో చేర్పించాడు. ఆ సంఘంలో కులం, మతం ఏమీలేదు. చివరికి ఆడ, మగ అనే జాతి విభేదం కూడా లేదు. అందరూ ఒక్కటే. రాత్రివేళ ఆడాలి, పాడాలి. ఎవరి ఇంట్లోనైనా కాన్పులు జరిగితే వెళ్లి డప్పులు వాయించి డబ్బుల్ని "బక్షీస్"గా తీస్కోవాలి. వీలుని బట్టి పాంట్లు లేదా చీరలు కట్టుకోవాలి. ఈ జీవితం హాయనిపించింది. మగాళ్లను తిడుతూ, ఆడాళ్లను అక్కలతో పోల్చుకుంటూ, రోమియోలను బావయ్యా అనడంలో అదో రకం థ్రిల్. ఆ విషాదమే ఆనందంగా మారింది. మనసు కోర్కెలను దాచుకునే అవసరంలేదు. ఆ ఆనందంలో ఒక్కోసారి ఇల్లు జ్ఞాపకం వచ్చేది. ఇద్దరు తమ్ముళ్లు, చెల్లెలు జ్ఞాపకం వచ్చే వారు. మనసు చివుక్కుమనేది. పెద్ద తమ్ముడి పెళ్లి జరిగిందని అప్పట్లో ఎవరో చెప్పారు. బాధ పడ్డాడు. చెల్లి పెళ్లి జరిగిందని మ రెవరో చెప్పారు. బాధపడ్డాడు. ఇక చివరికి తమ్ముడి పెళ్లని తెలిసింది. మళ్లీ ఆ వంశంలో పెళ్లి జరగదనే ఆతృతతో వచ్చేశాడు. "రాములమ్మ" అని

పిలవడం అందరి అలవాటు కాని 'రాము' అసలు పే రని కుటుంబంలోని వారికే తెలుసు.

రాము మైకం నుంచి తేరుకుని ఎదురుగా నిలుచున్న తమ్ముడిని ఆప్యాయంగా చూసి "ఏరా తమ్ముడూ బాగున్నావుట్రా.. ఎంతగా ఎదిగావురా తండ్రీ.." ఆలింగనం చేసుకోబోగానే తమ్ముడు చిన్నగా నవ్వి 'బా గున్నాలే' అని వెనక్కి జరిగాడు.

పెద్ద తమ్ముడు భార్యను తనను తాను పరిచయం చేసుకున్నారు. అంతలో చెల్లెలు 'ఊర్మిళ వచ్చింది. ఆమె కళ్లలో తడి కనిపించింది. "బాగున్నావా అన్నయ్యా" నొచ్చుకుంటూ అన్నది. రాము మనసు నిండిపోయింది. భోరున ఏడ్చాడు. కాని ఆ ఏడుపు అక్కడి వారికి నచ్చలేదని గ్రహించాడు. మౌనం వహించాడు. పది నిముషాల తరువాత ఎవరి పనుల్లో వాళ్లు మునిగిపోయారు. ఎవరూ ఆసక్తిగా మాట్లాడడంలేదని రెండుగంటల్లో గ్రహించాడు. ఊర్మిళ తన పనిలో తాను పడిపోయింది. రాము మాటలను చిన్నపిల్లలు ఆసక్తిగా విన్నారు.




వీధిలో గచ్చు వేసే పనిలో వెళ్లి కల్పించుకున్నాడు. 'ఇది మగాళ్లు చేసే పని ను వ్వెందుకు?' అని మెత్తగా మందలించారు మగాళ్లు.

మరో గంట తరువాత ఇంట్లో ఆడవాళ్లు వంట చేస్తున్నారు. సహాయం చేయడానికి వెడితే "ఇది ఆ డాళ్ల పని నీ కెందుకులే" అని కసురుకున్నారు.

ఇ దో వింత లోకం అనిపించింది.

తెల్లవారింది. ఆ రోజే పెళ్లి. ఎవరి పనుల్లో వాళ్లు ఉన్నారు. పెద్ద తమ్ముడు, చిన్న తమ్ముడి ఫ్రెండ్స్ వచ్చారు. రామును పగలబడి నవ్వుతూ చూసి ఎవ రీ 'అర్ధనారీశ్వరుడు' అని అడిగారు. 'దగ్గరి బంధువు' అని తమ్ముడు చెప్పాడు. రాము మనసు మరోసారి చివుక్కుమంది. 'నే నేపాపం' చేశానని నా కీ శిక్ష? చిన్నతనంలో తెలిసి తెలియని వయసులో దూరం పెట్టడంలో ఒక అర్థముంది. కాని లోకజ్ఞానం తెలిసిన తరువాత ఇలా వీళ్లు ప్రవర్తించడం చాలా నీచమని అనిపించింది. కాని ఆ సంస్కారం వాళ్లకు లేకుండా పోయింది.

రాము రాక ఎవ్వర్నీ సంతోషపెట్టలేదు సరికదా ఓ 'అపశ్రుతి తోచింది. ఏదో వినాశం జరిగినట్లు అందరి సంతోషాలు కాస్తా ఎగిరిపోయాయి. ఏదో అనవసరపు ఇబ్బందిగా 'ఫీల్' కావడం గ్రహించాడు. తమ్ముళ్లు ఏదో విషయమై రెండు మూడు సార్లు చీదరించుకున్నారు. "అలా వెళ్లి కూర్చో" అని కోపంగా శాసించారు. పెద్దవా డనే గౌరవం ఎప్పుడో పోయింది. 'అన్నయ్యా' అనే పిలుపు ఎప్పుడో మాసిపోయింది. ఆ రోజుల్లోనే 'రాము' అని పేరు పెట్టి పిలిచేవారు. ఇ ప్పు డా పేరు కూడా కరువైంది.

అంతలో మరో కుటుంబం రిక్షాలో దిగింది. దూరపు బంధువులు. ఓ బామ్మ రిక్షా దిగి పెట్టే బేడా తీసుకుని ఇంట్లోకి రా బోయింది. సహాయం చేద్దామని రాము ఎదురొచ్చాడు. అంతే! ఆమె ముఖంలో రంగులు మారాయి. "ఎవరు తల్లీ నువ్వు?" అని. చిరాకుగా నిలదీసింది. పెద్ద తమ్ముడి భార్య అంటే రాము మరదలు వెనక నుంచి వస్తూ "ఎవరో లేమ్మ.. పెళ్లి భోజనం దొరుకుతుందని పిలువని పేరంటానికి వచ్చింది. మన ప్రవర్తనలు ఇతరులకు ఇబ్బంది కలిగిస్తాయని గ్రహించే ఇంగిత జ్ఞానం లేని వాళ్లు" అని నూటొకేస్ అందుకుంది.

బామ్మ లోనికి నడుస్తూ "శుభమా అని పె ళ్లింట్లోకి అడుగెడుతుంటే అది ఎదురైం దేమిటీ? నా కేం కీడు జరుగుతుందోనే మనవరాలా! అయినా పచ్చటి తోరణాలు, పసుపు పూసిన పెళ్లికొడుక్కు ఇలాంటిది ఎదురొస్తే ఎంత అరిష్టమో తెలుసా? మీరు పిల్లా పాపలతో పది కాలాలు పచ్చగా ఉండాలా, లేదా?" గదిలోకి వెళ్లింది. దాదాపు అర్థ గంట వరకు అందరు ఆడవాళ్లు ఏ వేవో మాట్లాడుకున్నారు. తరువాత ఇద్దరు తమ్ముళ్లను, చెల్లిని పిలిచి ఏదో హితబోధనలు చేశారు.

కుటుంబ సభ్యులు రామును చుట్టుముట్టి వెళ్లిపొమ్మని నిర్మొహమాటంగా అన్నారు. నే నేం చేశానని అమాయకంగా నిలదీశాడు. 'పెళ్లి పందిరిలో కాలు పెడితే మంచిది కాదు' అని చిన్న తమ్ముడు ఇంజనీర్ పరిజ్ఞానం చూపిస్తూ విసుక్కున్నాడు. ఇక రాము భరించలేక పోయాడు.

"నేను మీ కేం ద్రోహం చేశానని ఇలా చిత్రవధ చేస్తూ హింసిస్తున్నార్రా?" అని తిట్టాడు. "మీ క్కూడా నాలాంటి సంతానమే కలుగుతుందిరా, అప్పుడు అమ్మలాగే మీరూ బాధపడతార్రా, నా ఉసురు ఊరికేపోదురా, మీ వంశం నాలాంటి వాళ్లతో అంతమవుతుందిరా, మన గౌతమ వంశం ఇక్కడితో ఆగిపోతుందిరా" అని చప్పట్లు కొట్టి నేల మీది మట్టిని ఎత్తి వాళ్లపై పోశాడు. ఎవరో వచ్చి రాము డొక్కలో కొట్టి రోడ్డు మీదికి తోశాడు. అందరూ వింతగా చూస్తున్నారు. పుట్టెడు దుఃఖంలో రాము వచ్చి బస్ స్టాప్‌లో నిలుచుని ఏడుస్తూ కళ్లు తుడుచుకుంటున్నాడు.

సభ్య సమాజం అతన్ని వింతగా చూస్తోంది. కొందరు నవ్వుకుంటున్నారు. కాని ఏ ఒక్కరూ జాలి చూపడంలేదు. రాము ఆక్రందనల శాపనార్థాల్ని వాళ్లకు హాస్య రసగుళికలు అయినాయి.

"మేము చేసిన త ప్పేమిటి? ఎవరికి చెందనంత మాత్రాన ఇంత నీచంగా చూస్తారే? సెక్స్ జీవితంలో భాగమే. కాని సెక్సే ప్రధానం కాదు. మేము పవిత్రులము కాదా? పతివ్రత స్త్రీ కూడా ఏదో ఒక పురుషునితో రమించుకుని అపవిత్రురా లవుతుందే! అది ప్రకృతి ధర్మమే కావచ్చు. కాని ఎలాంటి సంబంధాలు లేకుండా అతి పవిత్రంగా ఉండే మాకు ఎందు కీ శిక్ష? కుంటి, గుడ్డి లాంటి భౌతిక వికలాంగుల వలే 'కొజ్జాతనం' ఒక లోపం. అంత మాత్రాన ఇలా హింసించాలా? రెక్కలు విరిగిన పక్షిని చేరదీసి ఓదార్చేలే కాని ఇలా రాళ్లు విసరడం ఎంతటి పాపం! సభ్య సమాజం నిజంగా ఎదుగుతోందా? మూఢ నమ్మకాలతో ఎందు కిలా దిగజారిపోవడం? అర్ధనారీశ్వరులు అర్ధనారీశ్వరులను కనలేరు? ఎవరో ఒకరు మంచి దంపతులే కంటారే? ఆ దంపతులకు అతను భారం కావడంలో అర్థమేమిటి? తోబుట్టువులు ఎందు కిలా చులకన చేస్తూ దూరం ఉంచుతారు? మగాడిని మగాడుగా గుర్తించనప్పుడు కనీసం ఆడదానిగానైనా గుర్తించవచ్చుగా? తమ్ముళ్లు అన్నగా అతన్ని భావించని పక్షంలో కనీసం అక్కగా గుర్తించి ఓదార్చితే అతని జీవితం ఆ సంఘంలో కలిసిపోయేది కాదుగా? ఇలాంటి భవ బంధాలను తెంచుకుని ఓ కొత్త ప్రపంచం - అంటే ఆడ, మగ కాని కొత్త ప్రపంచం వాళ్లు నిర్మించుకుంది. ఆ సంఘంలో చేరే ప్రతి సభ్యుడు ఇలాంటి నరకాలు అనుభవించి అందరికి దూరమైన "శాపగ్రస్తులు". మేము పవిత్రమైన "శాపగ్రస్తులం" అనుకున్నాడు. అన్నీ ఉన్నా ఏమీలేని అనాథల బ్రతుకులు అవి.

అతని మనసు ఆ సంఘం వైపు మొగ్గింది శాశ్వతంగా.. ఇక బ్రతికుండగా ఎవరి పె ళ్లిళ్లకు రాకూడదు. చనిపోతే స్మశానికీ రాకూడదు అని అందరిలాగే ప్రతిజ్ఞ చేసుకున్నాడు - ఆ శాపగ్రస్తుడు.